12th July, 2021

Listing Department
BSE Limited
Phiroze Jeejeebhoy Towers
Dalal Street
Mumbai- 400001

Scrip Code: 532349

Listing Department
National Stock Exchange of India Ltd.,
Exchange Plaza, C-1, Block G,
Bandra Kurla Complex,
Bandra (E) Mumbai – 400 051

Scrip Symbol: TCI

Sub: Newspaper Cutting – Dispatch of Annual Report along with the Notice Convening the AGM

Dear Sir/Madam,

In continuation of our letter dated 11th July, 2021 and in terms of Regulation 30 read with Schedule III Para A of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended, we are forwarding herewith copies of newspaper cuttings of the above notice as published in the following newspapers:

Particulars	Date of Publishing
Business Line (English)	12.07.2021
Nava Telangana (Regional Language)	12.07.2021

This will also be hosted on the Company's website at www.tcil.com.

This is for your information and records please.

Thanking you

Yours faithfully,
For **Transport Corporation of India Ltd.**

TRANSPORT CORPORATION OF INDIA LTD. Corporate Office

Archana Pandey
Company Secretary & Compliance officer
Encl.: As Above

Time for decriminalisation of cheque bounce cases?

VINOD SURANA

The Supreme Court in its recent decision dated April 16, 2021, observed that there are around 35 lakh cheque bounce cases pending before various courts. If the deterrent effect of the present provision was working, then such a huge pendency would not have arisen.

The SC, in *Makwana Mangaldas Tulsidas Vs State of Gujarat*, said that decriminalisation of cheque bounce cases involving small amounts may be left to the civil jurisdiction, hinting at decriminalisation. The judiciary has increasingly favoured compensation rather than punishment in cheque bounce cases. In *Meters and Instruments Vs Kanchan Mehta*, the SC even dispensed with the requirement of consent for compounding the offence, if the accused was willing to pay the compensation.

Moreover, pursuing a criminal remedy, may lead to delays. If, in the meantime, the limitation period under the civil action route is exhausted, then the payee is left without any legal recourse. Hence, decriminalisation is necessary. The Section 138 of the Negotiable Instruments Act 1881, treated cheque bounce as a civil wrong, until 1988, when it was brought under 'criminal offence', with a prison term of up to two years, while leaving the right to approach a civil court unaffected. This made violation of Section 138, both a civil wrong as well as a criminal act. Between 2002 and 2018, the Section underwent a myriad of amendments and has been subject of various judicial interpretations. In June 2020, the Ministry of Finance proposed the decriminalisation of various minor economic offences, including the offence of cheque bounce under Section 138. While comments were invited, no conclusive decision has yet been taken till date.

Compensation, not punishment

Those who support the decriminalisation note that the main purpose of the provision is compensation and not punishment. The Negotiable Instruments (Amendment) Act, 2018 inserted Section 143A which linked the interim compensation to be paid to the payee with the cheque amount. Moreover, the offence under Section 138, is compoundable and hence, the main focus is on compensation rather than on punishment. As per the 'reformative theory', the State should make an attempt to reform an offender rather than merely punishing them. A cheque bounce case is an economic offence and hence, reformation can be brought about by imposing suitable compensation. To imprison someone for the offence may not necessarily lead to reformation, but lead to further debasement. The second argument is that giving both civil and criminal redress to the offence of cheque bounce has clogged the judicial system and has led to multiplicity of proceedings. This concern was also recently identified by the Supreme Court wherein directions were given to dispose of Supreme Court cases expeditiously. Directions were given by the Supreme Court to club together multiple Section 138 cases against an individual (in the last 12 months) in a single proceeding. Such multiplicity of proceedings arose because there were two ways through which remedies could be obtained; payees often explored both, leading to increased load on the judiciary.

Those who oppose decriminalisation anchor themselves in the 'retributive theory'- severely punish an offender so that it sets an example in the society. They argue that decriminalisation would enable people to issue post-date cheques without an intent to pay, without impunity. The government has not yet made up its mind. Decriminalisation is a welcome step but it should not obstruct the smooth operation of economic activity and sufficient measures should be in place to assure the payees that the cheques presented to them would be honoured.

(The author is Managing Partner & CEO, Surana and Surana, a law firm)

The taxing issue of making the tech giants pay their due

Amending 'permanent establishment' in treaties is key to taxing the tech majors

Massive numbers Global e-commerce retail sales rose 265 per cent between 2014 ($1.3 trillion) and 2021 ($4.9 trillion)

KARTHIK NATARAJAN

Information Technology has lowered barriers for trading without physical presence in a region. Historically, countries have sought to tax businesses conducted within their territories. This has been shaken up by the blistering pace of the internet.

Global e-commerce retail sales rose 265 per cent between 2014 ($1.3 trillion) and 2021 ($4.9 trillion). Nations with substantial markets have felt the need to recognise and address the tax imbalance (which the pandemic has exacerbated).

For, after all, it is their population that contributes to the coffers of the technology companies, most of which are located in the developed nations, where they pay their taxes.

'Digital tax challenges'

The Organisation for Economic Co-operation and Development (OECD)'s concerted efforts gave birth to BEPS Action-1 in 2015, addressing the "Tax Challenges Arising from Digitalisation", suggesting taxation of cross-border digital transactions from three points: Nexus based on Significant Economic Presence ('SEP'); withholding tax on digital transactions; and equalisation levy.

Initially, India went for the equalisation levy as a separate chapter in the Finance Act, 2016 at the rate of 6 per cent of gross consideration on services which broadly covered the digital advertising space.

Effective April 1, 2020, e-commerce companies came within the ambit of the equalisation levy with a flat 2 per cent charge on gross revenues (both goods and services) of non-resident e-commerce operators (including providers of online trading platforms, advertisements targeting Indian customers and dealing in data of Indian origin).

Significant Economic Presence

In May 2021 (effective April 1, 2021), India operationalised the SEP for non-resident e-commerce companies by including 'download of data or software' worth revenues exceeding ₹2 crore from Indians or a threshold of 3 lakh Indian users with whom such companies 'solicit systematic and continuous business activities or engage in interaction'.

Until recently, Indian tax courts have almost consistently held the view that payments to non-resident companies for online advertisement campaigns (Income Tax Appellate Tribunal, Kolkata in the Right Florists case) or banner ads on portals (Mumbai Tribunal in Pinstorm Technologies) to expand business prospects were not liable for taxation in India, especially in the absence of an Indian Permanent Establishment, effectively taking them out of the ambit of Indian tax.

The question of violating the tax treaties in case of equalisation levy may not arise since it has been brought in via Finance Act, 2016 and not by amending the Income-tax Act, 1961 ('the Act').

Though the introduction of SEP came by way of amendment to the Act, the definition of 'permanent establishment' used in the tax treaties has not yet been amended and therefore, until that is done, the Indian taxman cannot yet tax such global technology giants. SEP terms such as 'systematic and continuous soliciting of business' or 'engaging in interactions' have not been defined, which is a sure-shot invitation to increased litigation.

We also have to consider how tax authorities will gather the data required to implement SEP, let alone verifying it. Like other countries, India is attempting to get a fair share of the tax pie of profits earned by tech giants like Google, Facebook, Amazon, and Microsoft.

However, the fear is of retaliatory, punitive tariffs, as has happened to France. In the absence of a multilateral tax body transcending national self-interests, global digital and e-commerce business is poised for turbulent headwinds.

(The author is a Partner, Bhuta Shah Co. LLP)

WhatsApp and the wait for Data Protection Bill

M RAMESH

Harish Salve, WhatsApp's counsel, has pressed the pause button on a legal brawl by telling the Delhi High Court that the messaging service provider will not enforce its new 'privacy policy and terms of service' until the Personal Data Protection (PDP) Bill, 2019, becomes law.

WhatsApp can afford to wait. A Joint Committee of the Parliament that is examining the PDP Bill was given more time to do its work in March this year – till the first week of the monsoon session of 2021 of the Parliament. Since the monsoon session is scheduled to begin in July 19, the extended time is coming to an end very soon. Unless, yet another extension – the fifth – is given. Some experts have wondered whether the government is trying to cover up its own failure to pass such an important legislation as the PDP, which is more granular than the existing laws relating to personal data, by narrowly interpreting the existing laws to suit its convenience.

"Rather than vilify a company for following the letter of the law, India should focus on why there isn't a better one," writes Probir Roy Chowdhury, an advocate with the law firm, J Sagar Associates, in Mondaq.

SPDI Rules

Under the Information Technology (Reasonable Security Practices and Procedures and Sensitive Personal Data or Information) Rules, 2011, or 'SPDI Rules', a service provider such as WhatsApp is not barred from collecting 'personal information' such as contact list details, usage or log information or other location-based information; for 'sensitive personal data', the service provider should get express consent from the customer, use the data so collected for a lawful activity, provide opportunity to the customer to withdraw consent and not share the data with a third party, unless expressly consented to by the customer. Chowdhury notes that during the hearing, the Delhi High Court observed that WhatsApp users do not have to agree to WhatsApp's privacy rules as they could easily shift to other messaging networks if they don't like the rules. Users could also go to other independent platforms of business or avail themselves of other hosting services.

Chowdhury observes that the WhatsApp issue seems to bring back the famous caveat emptor principle – or 'buyer beware'– which expects the buyer to exercise diligence over his purchase first before blaming the seller for selling a defective product. (*Caveat emptor* is a part of a sentence in Latin, whose translation is 'let a buyer beware, for he ought not to be ignorant of the nature of the property that he is buying'.) He argues that the mere fact that the take-it-or-leave it nature of WhatsApp's privacy policy, where you either click on the 'I Agree' button or not, with no scope for negotiations, does not make the policy unconscionable.

Any business is entitled to follow the letter of the law – it is up to the governments to bring the letter of the law in complete sync with the spirit of the law. That is where enter the importance of the PDP, which is modelled on the European Union's General Data Protection Regulation (GDPR), but only more stringent. For example, as Vijay Pal Dalmia, Partner, Vaish Associates, notes, the GDPR does not concern itself with non-personal or anonymised data, but under clause 91 of the PDP, the government may ask for non-personal data for policy making decisions. So, as of now, WhatsApp's case rests. One has to see how well WhatsApp's privacy policy holds up against the PDP. But it is only when the PDP Bill becomes an Act, would one remind himself of the famous words of Gabbar Singh in Sholay: '*Ab aayega maza*'.

TECH START-UPS

The merits of superior voting rights

SEBI is reviewing if the ICDR regime needs further modifications

SAURYA BHATTACHARYA

Almost two years to the day, the Securities and Exchange Board of India ("SEBI") introduced the concept of superior voting equity shares ("SR Shares") in the SEBI ICDR Regulations of 2018 (ICDR – 'Issue of Capital and Disclosure Requirements') to ease initial public offers of tech-based start-up companies.

Founders of such companies are inclined to use SR Shares where their company (expectedly) has multiple rounds of fund raise requirements from various financial investors and ordinary voting right equity shares would dilute a founder's control. SEBI is now reviewing whether the present ICDR regime needs further modifications to facilitate a company with SR Shares meaningfully achieve listing.

The whole issue has several features of interest. For example, which shareholders with SR Shares ("SR Shareholders") should be considered?

Key models

A company can have founder equity shareholding control structured in a few key models: (a) direct equity holding by one or more individual founders; (b) founder may have relatives hold equity shares; or (c) founder holding is through trusts/holding companies (special purpose vehicle or SPV).

Notwithstanding variations to the structure, the crux would be in the individual founder exercising control. Thus, SEBI's focus may well be on the founder's direct or indirect holding of SR Shares, and such founder would be the relevant SR Shareholder for the purposes of the ICDR.

SEBI may even consider allowing SR Shares only for individual founders for a company going the IPO route, as they are the ones who would effectively need to exercise control rather than relatives with passive shareholding. If required, the maximum permissible voting ratio of 10:1 could be increased

to 12:1 or 15:1. Another point of interest is whether SR Shares be allowed for a SPV? The key challenges to allowing SR Shares for a SPV have always been opacity and the fact that there could be dilution of founder's control in the SPV itself. If SR Shares are allowed in SPVs, it would indeed be complex to monitor and require disclosures from the founder and the SPV.

In this regard, few requirements to consider would be: (a) positive shareholding control over the SPV by the individual founder, which may not be diluted below 50.1 per cent till the sunset of the SR Shares. Disclosures regarding the founder's direct and beneficial holding in the SPV would be required periodically as well as on transaction triggers. The voting ratio for SR Shares would also be tested against the vehicle in that case.

If founder-holding is a combination of direct and through a SPV, the voting ratio and other conditions under the ICDR would have to be satisfied by both.

Net worth considerations

Then, there is the question of what the net worth considerations should be. At presently, it is ₹500 crore collective net worth limit for promoter groups. Changing this to net worth of individual founders may be more useful. While already present in the ICDR, a clearer clarification that such net worth would exclude the individual's (direct or indirect) equity-linked investment in the company would be helpful.

As the conditionalities are for main board listing and considering how PE/VC led company and founder growth would typically mature before an IPO, a threshold of ₹750 crore for a single founder and, where there are two or more founders, an aggregate of ₹1,500 crore for all individual founders combined may be considered. Given that the investments into the company would not be considered, if there is a SPV, its investment into the company might not matter.

Furthermore, what should be the minimum period of holding SR Shares? At present, the ICDR mandates that the SR Shares should be held for a minimum period of six months prior to filing of the red herring prospectus. While six months is not unreasonable, a shorter period could also be considered to allow founders greater flexibility to prepare a company for an IPO. Also, if there is a SPV, the minimum holding period should apply on it as well. As a corollary, if the founder holding of SR Shares in the company is a combination of direct holding and SPV holding, the minimum holding period should apply to both. Any time-period beyond minimum holding need not be identical for both. Also, given that the voting ratio could be tested through holding of direct SR Shares (either for individual founder or vehicles) and the net worth test could be limited to individual founders minus investment in the company; during the six-month period inter se transfer between individual founder and his SPV could also be permitted.

In sum, to aid founders and tech-based start-ups to best use SR shares en route to a main board IPO, a shift in focus from promoter/promoter group to individual founders and their controlled investment vehicles may provide the right balance.

(The author is a Mumbai-based Corporate Partner with HSA Advocates, and additionally heads the practice for the Firm's Kolkata Office. Views expressed herein are personal and not to be construed as legal advice.)

COURTROOM

Re-opening disallowed

The Income Tax Appellate Tribunal has dismissed an appeal filed by the Deputy Commissioner of Income Tax, Mumbai, who wanted to re-open the tax assessment of a corporate assessee, because the assessing officer changed his opinion about the depreciation claim. In doing so, the Tribunal has established the principle that in the absence of any new material, a case cannot be re-opened, merely on the basis of a change of opinion.
Morries Energy of Mumbai, which owns a 1.25 MW wind turbine, claimed 100 per cent depreciation. The claim was examined by the assessing officer and allowed. But he later said that the fact that the wind turbine had not been put to use for 180 days, as required for claiming 100 per cent depreciation, had escaped his attention.
He said that the company was entitled to only 50 per cent depreciation. The company petitioned the Central Income Tax Tribunal, which declared the reassessment invalid, following which the department approached the Appellate Tribunal. The Tribunal said: "It is quite evident that the original return of income stood scrutinised u/s 143(3) wherein assessee' claim of depreciation was duly examined by Ld. AO. The claim was allowed after due application of mind. The requisite documents and details were already furnished by the assessee during original assessment proceedings. However, subsequently, on the basis of existing material as available on record, Ld. AO formed an opinion of escapement of income which was nothing but mere change of opinion. There was no new tangible material which would demonstrate any escapement of income in the hands of the assessee. CIT(A) was quite justified in declaring the reassessment proceedings as invalid. Finding no infirmity in the same, we dismiss the appeal."

Limitation

In the case of *Silpi Industries and Ors Vs Kerala State Road Transport Corporation*, the Supreme Court has held that the Limitation Act, 1963 is applicable to the proceedings under the Arbitration and Conciliation Act, 1996. The case relates to a dispute over non-payment of a portion of dues under a purchase order.
The question for consideration before the apex court was whether the provisions of Indian Limitation Act, 1963 is applicable to arbitration proceedings initiated under Section 18(3) of MSMED Act and whether counter claim is maintainable in such arbitration proceedings.
A reading of Section 43 of 1996 Act itself makes it clear that the Limitation Act, 1963 shall apply to the arbitrations, as it applies to proceedings in court, the Supreme Court observed.

No fraud, no penalty

In the case of *Shubh Labh Reality Limited Vs Commissioner, Central Goods and Service Tax and Central Excise*, the Appellate Tribunal held that when a non-payment of tax is not due to fraud, collusion, wilful misstatement or suppression of facts, penalty cannot be imposed.

సాగుదారులపై నిర్బంధం ఆపండి

బలమైన ఉద్యమాలతోనే
అటవీ భూములకు పట్టాలు

- చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- గిరిజనులకు పట్టాలిచ్చి రైతు బంధు ఇవ్వాలి : రౌండ్‌టేబుల్‌లో సారంపల్లి, సాగర్
- జిల్లా కేంద్రాల్లో ఆందోళనలకు పిలుపు


రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాఉద్యమాల ఫలితంగానే పేదలకు భూములు దక్కాయనీ, ఆ స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు నిర్మించి, అటవీ భూములకు హక్కులు సాధించాలని రౌండ్‌టేబుల్‌లో వక్తలు సూచించారు. రాజ్యాంగం ప్రకారం అటవీ హక్కుల చట్టం రూపొందించినా, బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ఆ చట్టాన్ని అమలు చేయడం లేదని విమర్శించారు. దాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న గిరిజనులపై అటవీ అధికారులు దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారనీ, వాటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అటవీ భూములకు పట్టాలిచ్చి రైతుబంధు వర్తింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా భూముల విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మాట తప్పుతున్నదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూఢ్ శోభన్ అధ్యక్షతన 'అటవీభూముల సాగుదార్లపై నిర్బంధం ఆపాలి. పట్టాలిచ్చి రైతుబంధు వర్తింప చేయాలి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ చరిత్రలో ప్రభుత్వాలు ఎక్కడా తనకు తాను పేదలకు భూములు పంచలేదన్నారు. సుదీర్ఘంగా ప్రజాఉద్యమాల ఫలితంగానే వారికి భూములు వచ్చాయని గుర్తు చేశారు. అసైన్డ్‌భూములు, ప్రభుత్వ భూములు, సాధాబైలామా ద్వారా భూములు అప్పగించారని గుర్తు చేశారు. కొంత ప్రభుత్వ భూమి కలిపేసుకుని వంద, రెండొందల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లు నిర్మిస్తున్నారని విమర్శించారు. ఆర్డీలు పడితే ప్రభుత్వం చలించదనీ, సమరశీలమైన పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసినా, అమలు చేయకుండా ఉల్లఘిస్తున్నాయని చెప్పారు. చట్టాలన్నీ ఉల్లఘించిన ప్రభుత్వాలు కూడా నేరస్తులేనన్నారు. ఇప్పటికైనా ఐక్య ఉద్యమాలతో సీఎంకు జ్ఞానోదయం కలిగించాలని సూచించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ అటవీ భూముల సాగుదార్ల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. గిరిజనులపై అటవీఅధికారుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. హరితహారం పేరుతో అటవీభూముల నుంచి గిరిజనుల తరిమేస్తున్నారని విమర్శించారు. ఆందోళనలు జరిగిన ప్రతిసారీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హక్కుపత్రాలను ఇప్పిస్తామంటూ మాట తప్పుతున్నారని చెప్పారు. కార్పొరేట్ కంపెనీలకు ఖనిజసంపద దోచి పెట్టడానికే అడవుల నుంచి గిరిజనులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అటవీభూముల్లో గిరిజనులు అక్రమంగా ఉంటున్నారంటూ బీజేపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని విమర్శించారు. ఈ చట్టాన్ని అమలు చేయకపోవడంతో వారికి రైతుబంధు, రైతుబీమా, రుణాలు, రుణమాఫీ వంటి సౌకర్యాలు అందడం లేదని చెప్పారు. దీంతో గిరిజన రైతులు అప్పులపాలై..ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాంనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల్లో గిరిజనులు సాగులో ఉన్నట్టు తెలిపారు. అక్కడి భూములు హక్కు పత్రాల కోసం లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 13లక్షల ఎకరాల్లోనే సాగు చేసుకుంటున్నారంటూ టీఆర్ఎస్ ప్రభుత్వం తేల్చిందన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, కొత్త దరఖాస్తులు ఆహ్వానించి గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ అడవులను నాశనం చేస్తున్నారనే పేరుతో గిరిజనులపై అటవీ అధికారులు దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హక్కుపత్రం కూడా ఇవ్వలేదన్నారు. ఐక్య ఉద్యమాలతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సీఐటీయూ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, రుద్రకుమార్, తెలంగాణ రైతాంగ సమితి ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ది వెంకట్రాములు తదితరులు మాట్లాడారు.

BEFORE THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL HYDERABAD BENCH, HYDERABAD.
In the Matter of Sections 230 to 232 and other applicable provisions of the Companies Act, 2013 read with Rule 3 of the Companies (Compromises, Arrangement and amalgamations) Rules, 2016 and Rule 11 of the National Company Law Tribunal Rules **AND**
IN THE MATTER OF THE SCHEME OF AMALGAMANTION
between
M/s. Injecto Capta Private Limited (Transferor Company) **with**
M/s.Invomed Cotab Private Limited (Transferee Company) **AND**
Their respective shareholders and members
C.P. (CAA) No. 202/230/HDB/2020
M/s. Injecto Capta Private Limited, a Company incorporated under the provisions of Companies Act, 1956, having its Registered Office at 1 98/3/87, Ground Floor, Phase 3, Kavuri Hills, Madhapur, Hyderabad, State of Telangana, represented by its Director, Ms. Divita Gulati, W/o. Sunil Gulati, aged 46 years, R/o. 8-2-409, Road No. 6, Near Radisson Blue Hotel, Banjara Hills, Hyderabad.
Petitioner / Transferor Company
This is informed that Company Petition submitted under Section 230 to 233 of the Companies Act. 2013 seeking approval of Scheme of Arrangement between M/s. Injecto Capta Private Limited (Transferor Company) with M/s. Invomed Cotab Private Limited (Transferee Company) and its members, is confirmed / approved by the National Company Law Tribunal, Hyderabad vide judgement dated 02.07.2021 and the scheme of Amalgamation shall be effective from the appointed date : 01.04.2019.
G. KALYAN CHAKRAWARTHY
Advocate

ఐక్యపోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

హాజరై మాట్లాడారు. కరోనా మహమ్మారిని ఎదుర్కోలేక ప్రభుత్వాలు చేతులెత్తేసిన తరుణంలో అన్ని సౌకర్యాలతో చికిత్స అందిస్తూ పార్టీ కార్యాలయాలను ఐసోలేషన్ కేంద్రాలుగా మార్చి బాధితులకు కమ్యూనిస్టులు అండగా నిలిచినట్టు తెలిపారు. కరోనాతో దేశం అల్లకల్లోలమైన స్థితిలో కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించారన్నారు. ప్రజలకు నిత్యావసర సరుకులు ఉచితంగా అందిస్తూ ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. కరోనా మూడో దశ తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా దేశ ప్రజలందరికీ కోవిడ్ వ్యాక్సిన్ ఇవ్వకుండా మొదటి డోస్‌తోనే సరిపెడుతూ ప్రధాని మోడీ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తప్పుడు విధానాల వల్లే పెట్రోల్, డీజిల్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజలతో మమేకమవుతూ సమస్యలను తెలుసుకుని వాటిని అధ్యయనం చేసి పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందించి ప్రజలను ఏకం చేసి ఐక్యపోరాటాలు నిర్మించాలని దిశా నిర్దేశం చేశారు. ముందుగా ఎర్ర చొక్కాలు, చీరలు ధరించిన కార్యకర్తలు ముందుభాగాన కవాతుతో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, కవిత, మండల కార్యదర్శి గిరిప్రసాద్, నాయకులు వెంకటేశ్వర్లు, ఉపేందర్‌రెడ్డి, ఎల్లయ్య, నాగమణి, మాజీ ఎంపీటీసీలు వెంకటరమణ, పద్మ, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో మొత్తం 45 వేల ఖాళీలు..

- అన్ని వివరాలతో నేడు సీఎస్‌కు నివేదిక
- ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సమావేశంలో నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, భర్తీ చేయాల్సిన పోస్టులు, విభాగాల వారీగా ఉన్న క్యాడర్లపై చర్చించేందుకు వీలుగా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు నేతృత్వంలో జరిగిన కీలక భేటీలో పలు అంశాలపై చర్చించారు. ఆదివారం వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులతో నిర్వహించిన ఈ సమావేశంలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో మొత్తం 45 వేల పోస్టులు ఖాళీగా ఉన్నట్టు నిర్ధారించారు. వీటిని వివిధ శాఖల వద్దనున్న సమాచారంతో సరిపోల్చి చూశారు. అయితే ఒకట్రెండు డిపార్టుమెంట్ల నుంచి వచ్చిన రిపోర్టుల్లో ఖాళీ పోస్టుల వివరాలకు సంబంధించి స్వల్ప తేడాలున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం వరకూ వాటన్నింటినీ సరిచేసి, సవరించటం ద్వారా సీఎస్ సోమేశ్ కుమార్‌కు తుది నివేదికను సమర్పించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆ నివేదికను సీఎస్... ఈనెల 13న క్యాబినెట్‌కు సమర్పిస్తారు. దానిపై మంత్రివర్గం చర్చించి, ఒక నిర్ణయానికి వస్తుందని అధికారులు వివరించారు. మరోవైపు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి నిర్వహించిన సమావేశం... విద్య, వైద్యం, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ శాఖల్లో ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు గుర్తించింది. డిప్యూటేషన్ అంశానికి సంబంధించి ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయానికి రాలేకపోయారని తెలిసింది.

బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ వరలక్ష్మి రామన్ గౌడ్‌లు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న గోశాలలో కేక్ కట్ చేసి.. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కె.నర్సింగ్ ముదిరాజ్, కె.నర్సింగ్ గౌడ్, సాయినాథ్ గౌడ్, రామస్వామి, మహేష్, జైస్వాల్, మల్లేష్, సాయి, బిందియా, శారద, సుజాత, శీలా, పద్మజ, శేఖర్, ఆలీ, సాయి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

ఒక శాతంలోపే పాజిటివ్ రేటు

- 465 మందికి కరోనా
- నలుగురి మరణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో తాజాగా 465 మందిలో కరోనా ఉన్నట్టు బయటపడింది. నలుగురు మరణించారు. ఆదివారం విడుదల చేసిన బులెటిన్‌లో పాజిటివ్ రేటు 0.70 శాతంగా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో శనివారం సాయంత్రం 5.30 గంటల నుంచి ఆదివారం సాయంత్రం 5.30 గంటల వరకు 65,607 మందికి టెస్టులు చేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో 61,475 మందికి, ప్రయివేటు ఆస్పత్రుల్లో 4,132 మందికి పరీక్షలు నిర్వహించారు. మరో 565 మంది రిపోర్టులు రావాల్సి ఉంది..రాష్ట్రంలో ప్రస్తుతం 10,316 యాక్టివ్ కేసులున్నాయి. తాజాగా కోలుకున్న 869 మందిని డిశ్చార్జి చేశారు. జిల్లాల వారీగా చూస్తే జీహెచ్ఎంసీలో అత్యధికంగా 70 మందికి కరోనా సోకింది. అతి తక్కువగా ఆదిలాబాద్, నిర్మల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ఈ వ్యాధి బారిన పడ్డారు. కామారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో ఒక్క కేసూ నమోదు కాలేదు.

తెలంగాణ యువతకు భరోసా తెరాసనే..

- మంత్రి హరీశ్ రావు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ యువత భవిష్యత్తుకు భరోసానిచ్చేది టీఆర్ఎస్ మాత్రమేనని ఆర్థికమంత్రి హరీశ్‌రావు అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి సమక్షంలో హుజురాబాద్ నియోజకవర్గ విద్యార్థి సంఘం నేతలు అధికార పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈటల మంత్రిగా పని చేసిన సమయంలో తమను బాగా వేధించారని విద్యార్థి సంఘం నేతలు చెప్పారు. తమపై కేసులు పెట్టి కొట్టించారని, జైలుకు పంపారని, భయభ్రాంతులకు గురి చేశారని వివరించారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీనిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు లక్ష 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు.

ఎల్.రమణకు నేడు టీఆర్ఎస్ సభ్యత్వం

- 16న కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీడీపీ తెలంగాణ శాఖ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత ఎల్.రమణ సోమవారం టీఆర్ఎస్ సభ్యత్వం తీసుకోనున్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆయనకు సభ్యత్వ పత్రాన్ని అందజేయనున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. మరోవైపు ఈనెల 16న సీఎం కేసీఆర్ సమక్షంలో రమణ... అధికారికంగా గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు.

అల్పపీడనం..భారీ వర్షం

రాష్ట్రమంతటా విస్తారంగా వానలు

- చెన్నారావుపేటలో అత్యధికంగా 14 సెంటీమీటర్ల వాన
- 3 రోజుల పాటు భారీ, అతి భారీ వర్షసూచన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం వల్ల రాష్ట్రంలో విస్తారంగా వానలు పడుతున్నాయి. కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేటలో అత్యధికంగా 14 సెంటీమీటర్ల వర్షపాతం(అతిభారీ వర్షం) నమోదైంది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్(13.3 సెంటీమీటర్లు), రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట(11.85 సెంటీమీటర్ల)లోనూ అతి భారీ వర్షం పడింది. రాష్ట్రంలోని 41 ప్రాంతాల్లో భారీ వర్షాలు, 253 ప్రాంతాల్లో మోస్తరు వానలు పడ్డాయి. ఆదివారం రాత్రి పది గంటల వరకు రాష్ట్రంలోని 721 ప్రాంతాల్లో రెండు మిల్లీమీటర్లకుపైగా వర్షపాతం పడింది. ఎక్కువ ప్రాంతాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ముసురేసింది. పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరం మధ్యలో ఆదివారం అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనానికి అనుబంధంగా మధ్య ట్రోపోస్పియర్ వరకు ద్రోణి వ్యాపించి ఉంది. అది ఎత్తుకి వెళ్ళే కొలదీ నైరుతి వైపునకు వంపు తిరిగి ఉన్నది. దీని ప్రభావం వల్ల వచ్చే మూడు రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. వచ్చే నాలుగైదు రోజులు పగటి పూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతాయని పేర్కొన్నారు. చాలా జిల్లాల్లో ఈదురు గాలులు గంటకు 30 నుండి 40కి మీ వేగంతోలి వచ్చే అవకాశముందని తెలిపారు.

రాష్ట్ర పునర్ నిర్మాణంలో ఇంజినీర్లది గొప్ప పాత్ర

- బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఇంజినీర్లు.. ఇప్పుడు రాష్ట్ర పునర్ నిర్మాణంలో సైతం గొప్ప పాత్రను పోషిస్తున్నారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రశంసించారు. అలాంటి ఇంజినీర్లు దేశానికే మార్గదర్శులని ఆయన అభినందించారు. తెలంగాణ ఇంజినీర్స్ డే సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ప్రముఖ ఇంజినీర్లు నవాబ్ అలీ నవాబ్ జంగ్ బహదూర్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఆర్.విద్యాసాగర్‌రావు విగ్రహాలకు ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంజినీర్ల విశిష్టతను భావి తరాలకు తెలిపేందుకు వీలుగా ప్రత్యేక గ్రంథాన్ని రచించాలని సూచించారు. చెప్పుకుంటూ పోతేనే వారి చరిత్ర ఉంటుందనీ, లేకపోతే అది కనుమరుగవుతుందని తెలిపారు.

డిక్కీ సౌత్ ఇండియా వైస్ చైర్మెన్‌కు మంత్రి హరీశ్ పరామర్శ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డిక్కీ సౌత్ ఇండియా వైస్‌చైర్మెన్ రావు కిరణ్‌ను ఆర్థికమంత్రి హరీశ్‌రావు ఆదివారం పరామర్శించారు. కిరణ్ ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సోదరుడు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు వైద్య సేవలు అందుతున్న తీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు.